

# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి

బుధవారం 18 జూన్ 2025 4 పేజీ



## రాజీవ్ యువ వికాస్

# పథకంలో అక్రమాలు..

**సూర్య- నవీపేట్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులైన యువతకు ఉపాధి కల్పించేందుకు రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల యువతకు 50వేల నుండి 4 లక్షల వరకు ఆర్థిక సాయం నిరుపే దలు, నిరుద్యోగులకు అందజేయడానికి 6 వేల కోట్ల బడ్జెట్‌ను కేటాయించింది. ఒక్కో యూనిట్ కు 60 నుంచి 100 శాతం వరకు సబ్సిడీ ఇవ్వనుంది. ఈ పథకానికి అర్హులు ఎవరంటే ఉన్నత చదువులు చదివి ఉద్యోగం లేక ఖాళీగా ఉన్న వారికి స్వయం ఉపాధి కల్పించే సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మార్చి 15న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకం ఎంపికలో రాజకీయ జోక్యం ఉండకూడదని, పారదర్శకత పాటించాలని లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరాలని రాష్ట్ర ప్రభుత్వం తెలుపుతున్నప్పటికీ. మండలంలో అధికార పార్టీ నాయకుడు రాజీవ్ యువ వికాస్ పథకాన్ని పక్కదారి



(మిగతా 2లో)

# కొత్త లోగో ఆవిష్కరణ

**- మార్పుకు నాంది పలికిన జిల్లా ఎస్పీ**
**- పారదర్శకతతో ముందుకు సాగుతున్న కామారెడ్డి పోలీసింగ్**
**- జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖలో నూతన అధ్యాయానికి నాంది పలుకుతూ, జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర మంగళవారం రోజున కొత్త లోగోను ఆవిష్కరించారు. Fearless Always. Vigilant Forever అనే నినాదంతో రూపొందిన ఈ లోగో, పోలీసింగ్‌లో ధైర్యం, అప్రమత్తత, పారదర్శకతను ప్రతిబింబించడమే కాకుండా, పోలీసింగ్‌లో వస్తున్న మార్పుకు ప్రబలమైన ప్రతీకగా నిలుస్తోంది. ఇందులో ప్రతిఫలించే నినాదం జిల్లా పోలీసుల నిబద్ధతను, కమిట్ మెంట్‌ను స్పష్టంగా వ్యక్తపరుస్తోంది. ఈ లోగోను జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్లు, అధికారిక పత్రాలు, సోషల్ మీడియా (మిగతా 2లో)




## గంజాయి నిర్మూలనకై పటిష్టమైన

# నిఘా ఏర్పాటు చేయాలి

**- పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య**

**సూర్య రెంజల్**

గంజాయి నిర్మూలనకై పటిష్టమైనటువంటి నిఘాను ఏర్పాటు చేయాలని జిల్లా పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య సూచించారు. మంగళవారం రెంజల్ మండలంలోని పోలీస్ స్టేషన్ను పోలీస్ కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. పోలీస్ స్టేషన్ భవనాన్ని, పోలీసుల పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. ఫిర్యాదులు స్వీకరించే రిసెప్షన్ సెంటర్, కంప్యూటర్ సిబ్బంది పనితీరులను అడిగి తెలుసుకున్నారు. వాహనాల పార్కింగ్ స్థలాన్ని పరిశీలించారు. 5S విధానం అమలు చేస్తున్నారా లేదా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. ప్రధానంగా ఎక్కువ ప్రమాదాలు ద్విచక్ర వాహనాదారులకు జరుగుతున్నందున, తప్పనిసరి హెల్మెట్ ధరించి ప్రయాణం (మిగతా 2లో)



# చివరి మజిలీ కష్టాలు..

**సూర్య,భీమ్‌గల్:**



మనిషి చివరి మజిలి ఆఖరి ప్రస్థానం శ్మశాన వాటికలే. బాధాతప్త హృదయాలతో ఉండే మృతుల కుటుంబ సభ్యులు, బంధువులు అంత్యక్రియలు ప్రశాం తంగా జరుపుకునేందుకు గత ప్రభుత్వం వైకుంం దాములు నిర్మించింది. దానిలో భాగంగా భీమ్‌గల్ పట్టణంలో మొగిలి చెరువు వద్ద నిర్మించారు. పట్టణంలో మెజారిటీ ప్రజలు తమ కుటుంబ సభ్యులు మరణిస్తే ఈ వైకుంఠధామంలోనే అంత్యక్రియలు నిర్వహి స్తారు. కానీ ప్రస్తుతంఇక్కడ అంత్యక్రియలు నిర్వహించాలంటే నానా అవస్థలు పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. ఈ వైకుంఠధామం ముందు మురికి కాలువ ఉంది,దానిపై కల్వర్టు నిర్మించకుండా అలానే వదిలేశారు. దీంతో ఎవరైనా మరణిస్తే అంత్యక్రియలు జరపాలంటే నరకయాతన పడుతున్నామన్నారు. లక్షల రూపాయలతో నిర్మించిన ప్రస్తుతం నీటి సదుపాయం,విద్యుత్ కనెక్షన్ లేకపోవడంతో ఇబ్బందులు పడు తున్నారు. అంత్యక్రియలతో పాటు (మిగతా 2లో)

## క్షేత్రస్థాయిలో భూ సమస్యలను

# పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

క్షేత్రస్థాయిలో పరిశీలించి భూ సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ రెవిన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కామారెడ్డి పట్టణంలోని 1 వ వార్డు ఇల్చిపూర్ లో నిర్వహించిన భూభారతి రెవిన్యూ సదస్సును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రెవిన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకున్న రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని భూ సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం ధరణి స్థానంలో భూభారతి చట్టంను తీసుకువచ్చిందని ఈ భూభారతి రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోని భూ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని (మిగతా 2లో)



# రాజీవ్ యువ వికాస్ పథకంలో అక్రమాలు..

**(మొదటి పేజీ తరువాయి)**

పట్టిస్తున్నాడు. నిరుద్యోగులను కాదని రక్తసంబంధీకులకు, తన వద్ద కూలి పని చేసే వారికి ప్రాధాన్యత ఇస్తున్నారు. మండలానికి చెందిన నాయకుడు తన సొంత కూతురుకు రాజీవ్ యువ వికాస్ పథకం కింద 50 వేల బీసీ కార్పొరేషన్ లోన్ ఇప్పించారు. ఇందులో విచిత్రం ఏమిటంటే ఆమెది నందిపేట్ మండలం... కానీ లోను మాత్రం నవీపేట్ మండలంలో వచ్చింది. ఆయన ఏదైనా చేయగలడు. అధికారులు ఆయన చెప్పిందే వినాలి అనేదానికి ఇదే నిదర్శనం. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తుండగా అధికార పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధి ఇలా అక్రమాలకు పాల్పడుతుంటే ప్రజలు మనని నమ్మి ఎలా ఓట్లేస్తారని అధికార పార్టీ నాయకులు ఆయన తీరుపై లోలోపల మదన పడుతున్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో తన ఇష్టానుసారంగా ఏకచిత్రాధిపత్యాన్ని చలాయించాడని మండల కేంద్రంలో ఒక మాజీ ఎంపీటీసీ సోషల్ మీడియాలో తన ఆవేదన వెళ్లగక్కడంతో అతనిని గ్రూప్ నుండి రిమూవ్ చేశారు. మండలంలో ఇంత జరుగుతున్న స్థానిక ఎమ్మెల్యే మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి దృష్టికి సారించకపోవడంతో కొంతమంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నిరుత్సాహానికి గురవుతున్నారు. ఇది ఇలాగే కొనసాగితే స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయాలనుకుంటున్న మా పరిస్థితి ఏంటని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే ఇలాంటి విషయాలపై దృష్టి సారించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరేల చూడాలని కోరుకుంటున్నారు.

## ముగిసిన రెవెన్యూ సదస్సులు.. భారీగా దరఖాస్తులు


**సూర్య- బిక్కనూర్**




రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతిపై నిర్వహించిన రెవెన్యూ సదస్సులు మండలంలో విజయవంతంగా ముగిసినట్లు ఎమ్మార్వో సునీత చెప్పారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో ఆమె మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులకు రైతుల నుండి భారీగా దరఖాస్తులు వచ్చినట్లు వివరించారు. అనంతరం రెవెన్యూ సదస్సులను విజయవంతంగా నిర్వహించినందుకు ఎమ్మార్వో సునీతను, రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాలయ్యను జిల్లా జిపిఒల అధ్యక్షుడు దుబాసి మాణిక్యం శాలువా కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

## జిల్లా ఇన్చార్జి మంత్రిని కలిసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు

**సూర్య- బిక్కనూర్**



జిల్లా ఇన్చార్జి మంత్రిగా నియమితులైన పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్కను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుపారి భీమ్ రెడ్డి మంగళవారం హైదరాబాదులోని మంత్రి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. పెండింగ్లో ఉన్న పనులకు నిధులు విడుదల చేయాలని కోరారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ మండల అభివృద్ధికి నిధులు కేటాయిస్తానని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు సత్తా చాటాలని సూచించారు.

## విద్యుత్ అధికారుల ఫోన్ నెంబర్ల మార్పు

**- ఎస్ ఈ శ్రవణ్ కుమార్**

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలో పనిచేస్తున్న విద్యుత్ అధికారుల ఫోన్ నెంబర్లు గతంలో బిఎస్ఎన్ఎల్ ఫోన్ నెంబర్ ఉండేవి వాటి స్థానంలోనే నూతనంగా ఎయిర్టెల్ నెంబర్లను ప్రభుత్వం ప్రకటించింది కాబట్టి వినియోగదారులు ఇట్టి నెంబర్లను సంబంధిత అధికారులకు తమ సమస్యలపై ఫోన్లు చేసి సమస్యలను పరిష్కరించుకోవాలని శ్రవణ్ కుమార్ తెలిపారు. అంతేకాకుండా విద్యుత్ సమస్య ఎక్కడ తడిపిన ఫోన్ చేస్తే వెంటనే సమస్యను పరిష్కరించబడుతుందని శ్రవణ్ కుమార్ తెలిపారు. ఈ విషయాన్ని వినియోగదారులు గ్రహించాలని ఆయన కోరారు.

## యోగాతో మానసిక ప్రశాంతత

**సూర్య, మాక్లూర్**

యోగాతో మానసిక ప్రశాంతతతో పాటు అనేక ప్రయోజనాలు ఉన్నాయని ఆయుష్ ఆయుర్వేద డాక్టర్ ప్రేమలత అన్నారు. మాక్లూర్ మండలం దాస్ నగర్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులకు యోగ ఇన్ స్ట్రక్టర్లు నమ్రత మంగళవారం యోగపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో కలిసి యోగ,ధ్యానం చేశారు. అలాగే డాక్టర్ ప్రేమలత గైనిక్ సమస్యలతో బాధపడుతున్న విద్యార్థులకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ లావణ్య,వైస్ ప్రిన్సిపాల్ సరిత,అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కను కలిసిన ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు

**- నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలి**

**సూర్య, నిజాంసాగర్**



ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నూతన ఇన్ ఛార్జి మంత్రిగా నియమింపబడ్డ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ (సీతక్క )ను జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి సీతక్కను ఆయన శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు జుక్కల్ నియోజకవర్గం లోని పంచాయతీరాజ్ రోడ్లకు అదనపు నిధులు కేటాయించాలని, నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని మంత్రి సీతక్కను కోరినట్లు ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఈనెల 19న కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఒలంపిక్ డే రన్ 2025

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా ఒలంపిక్ డే రన్ 2025 కమిటీ ఆధ్వర్యంలో ఒలంపిక్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఈనెల 19వ తేదీన, 39వ ఒలంపిక్ డే రన్ సందర్భంగా ఒలంపిక్ రన్ నిర్వహించబడుతుందని కామారెడ్డి జిల్లా ఒలంపిక్ సంఘం అధ్యక్షులు అల్లవెల్లి కరుణాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు కమిటీ సభ్యులు, వ్యాయామ సంఘాల ప్రతినిధులు విద్యార్థులు విద్యార్థినిలు యువకులు క్రీడాకారులు క్రీడాభిమానులు క్రీడా పోషకులు వాకర్స్ అసోసియేషన్ మరియు తదితర సంఘాలు అందరూ పాల్గొని ఈ ఒలింపిక్ డే రన్ విజయవంతం చేయాలని ఒలంపిక్ రన్ కన్వీనర్ నల్లవెల్లి కరుణాకర్రెడ్డి విజ్ఞప్తి చే సారు.

## మద్యం సేవించి వాహనలు నడిపిన ముగ్గురికి జైలు శిక్ష..

**సూర్య - నవీపేట్:**

మండల కేంద్రంలో గల పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో భాగంగా మద్యం సేవించి పట్టుబడిన పోతంగల్ గ్రామానికి చెందిన ఈర్నాల రాజు (42), ఖురేషి చాంద్ పాషా (54) మరియు నవీపేట్ కు చెందిన ద్యారంగుల గోపి (27) లను మంగళవారం కోర్టులో హాజరుపరచగా స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ అయిన నూర్జహాన్ బేగం ఈర్నాల రాజు, ఖురేషి చాంద్ పాషా లకు 4 రోజులు, ద్యారంగుల గోపి కి రెండు రోజుల చొప్పున జైలు శిక్ష విధించడం జరిగిందని ఎస్ఐ వినయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై వినయ్ కుమార్ మాట్లాడుతూ.. తాగి వాహనాలు నడపడం చట్టరీత్య నేరమని తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని మైనర్ పిల్లలు వాహనాలు నడుపుతూ దొరికితే సంబంధిత వాహన యజమానిపై కేసులు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేస్తామని తెలిపారు.

## ఇందిరమ్మ ఇల్లుకు భూమి పూజ

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండలంలోని ముస్తాపూర్ గ్రామంలో జూకంటి లక్ష్మీకి మంజూరైన ఇందిరమ్మ ఇంటికి మంగళవారం ఎంపీడీవో నరేష్ భూమి పూజ చేసి మార్కౌట్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సుబ్బు,గ్రామ కాంగ్రెస్ నాయకులు సిద్ధు,కాంత్ రెడ్డి, గంగారం,అంజగౌడ్, అర్షత్,రంజిత్,కాంగ్రెస్ కార్యకర్తలు,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు,ప్రజలు పాల్గొన్నారు.

## కొత్త లోగో ఆవిష్కరణ

**(మొదటి పేజీ తరువాయి)**

వేదికలలో అమలులోకి తీసుకురాబోతున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ "ఈ లోగో కేవలం గుర్తింపు మాత్రమే కాదు, కామారెడ్డి పోలీస్ శాఖ నిబద్ధత, ప్రజల పట్ల బాధ్యతా భావం, న్యాయబద్ధమైన విధానాలను ప్రతిబింబిస్తుంది. పోలీసింగ్ను ప్రజలకు మరింత సమీపంగా, పారదర్శకంగా తీర్చిదిద్దేందుకు మేము నిరంతరం కృషి చేస్తున్నాం. అని పేర్కొన్నారు. "పారదర్శకతే మా బలం -ధైర్యమే మా ఆయుధం" అనే లక్ష్యంతో పోలీసులు వ్యవహరించాల్సిన దిశగా మార్గదర్శకాలు రూపొందించామని తెలిపారు. ప్రజల భద్రత కోసం ప్రతి అధికారి శ్రద్ధగా, సమర్థవంతంగా పనిచేయాల్సిన అవసరం ఉందని సూచించారు. కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖ ప్రజల మద్దతుతో మరింత శక్తివంతమైన పోలీసింగ్ను అందించేందుకు సిద్ధంగా ఉన్నదన్నారు.




## క్షేత్రస్థాయిలో భూ సమస్యలను పరిష్కరించాలి

**(మొదటి పేజీ తరువాయి)**

చూచించారు. అలాగే భూభారతి రెవిన్యూ సదస్సులలో స్వీకరించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రెవిన్యూ రికార్డ్ లను సరిచూసుకుని రెవిన్యూ భూభారతి చట్టం మార్గదర్శకాల ప్రకారం పరిష్కరించాలని, అన్ని దరఖాస్తులను ఆన్లైన్ లో పొందుపరిచాలని తహసీల్దార్ జనార్ధన్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి మండల డిప్యూటీ తహసీల్దార్, ఆర్ఐ, రెవిన్యూ టీం సభ్యులు పాల్గొన్నారు.

## చివరి మజిలీ కష్టాలు

**(మొదటి పేజీ తరువాయి)**

కర్మకాండలకు నీటి వినియోగం ఎంతో అవసరం ఉంటుంది. కానీ ప్రస్తుతం నీటి సౌకర్యం లేక స్నానపు గదులు నిరుపయోగంగా ఉండటంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వైకుంఠధామం ముందు కల్వర్టు నిర్మించి, నీటి సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

## గంజాయి నిర్మూలనకై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలి

**(మొదటి పేజీ తరువాయి)**

చేయాలని సూచించారు. గంజాయి నిర్మూలనకు అధికారులకు ఆదేశాలు జారీచేయడం జరిగిందని, ఎవరయిన గంజాయికి బానిస అవుతే వారికి కౌన్సిలింగ్ చేయాలని సిపి పేర్కొన్నారు. నిర్మూలనకు పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. సైబర్ మోసగాండ్ల నుండి ప్రజలు మోసపోకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. గేమింగ్ అప్ ల పట్ల ప్రజలు మోసపోకుండా ఎప్పటికప్పుడు వారికీ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సిబ్బంది సాధక బాధలు ప్రతీ ఒక్కరిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బోధన్ ఏసిపి శ్రీనివాస్, బోధన్ రూరల్సిఐ విజయ్ బాబు, ఎస్సై చంద్ర మోహన్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

## నేడు నిజాంసాగర్ ప్రధాన కాలువ ద్వారా నీటి విడుదల

**సూర్య, నిజాంసాగర్-**

నేడు నిజాంసాగర్ ప్రాజెక్టు ప్రధాన కాలువ ద్వార నీటిని విడుదల చేయనున్నట్లు నీటిపారుదల శాఖ ఏఈ శివకుమార్ మంగళవారం సాయంత్రం తెలిపారు. ఉదయం 6 గంటలకు నీటి విడుదల ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రధాన కాలువ పరిసర ప్రాంతాల రైతులు ప్రజలు ఎవరూ కూడా ప్రధాన కాలువలోకి వెళ్లవద్దని, పశువులను గొర్రెలను ప్రధాన కాలువలో దింపవద్దని ఆయన ప్రజలకు సూచించారు. నిజామాబాద్, బోధన్ పట్టణాల ప్రజల అత్యవసర త్రాగునీటి అవసరాల నిమిత్తం నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి అలీసాగర్కు ప్రధాన కాలువ ద్వారా 1200 వందల క్యూసెక్కుల నీటిని విడుదల చేయటం జరుగుతుందన్నారు.

సూర్య www.suryaa.com



# తెలంగాణలో రానున్న రోజుల్లో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు ఖాయం

## -బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు క్రాంతి

**సూర్య,లింగంపేట్**



రానున్న రోజుల్లో తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఏర్పడుతుందని లింగంపేట్ బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు బొల్లారం క్రాంతి కుమార్ జోస్యం చెప్పారు.మంగళవారం లింగంపేట్ బిజెపీ మండల పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించి 11 సంవత్సరాల మోడీ పాలన అభివృద్ధి పోస్టర్ ఆవిష్కరణ చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ 11 సంవత్సరాల్లో చేసినటువంటి సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని మరింత బలోపేతం చేయాలని కార్యకర్త లకు సూచించారు.ఈ దేశాన్ని ప్రపంచ దేశాల్లోనే నాలుగవ స్థానానికి మన భారతదేశం వెళ్లడం అనేది బిజెపి పాలనలో మోడీ చేసినటువంటి దేశ అభివృద్దే కారణమన్నారు.మాటిచ్చిన విధంగా నల్లధనాన్ని నోట్ల రద్దుతో విదేశీ బ్యాంకుల్లో మగ్గుతున్నటువంటి డబ్బులు విలువ లేకుండా చేసి ఈరోజు దేశాన్ని అభివృద్ధి పథంలో నడుపుతూ ప్రపంచ దేశాలకు దీటుగా డిజిటల్ భారత్ దిశగా ఈరోజు భారతదేశం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకు వెళ్తోందని పేర్కొన్నారు.పేదరికం నిర్మూలించడానికి జనదన్ ధన్ పేరుతో జీరో ఖాతాలను పేద ప్రజలకు ఇచ్చి ప్రభుత్వ పథకాలకు సంబంధించిన డబ్బు లు నేరుగా వారి అకౌంట్లో వేసి పేదవారి అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. భారతదేశంలో నాలుగు కోట్ల పైచిలుకు ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. కోవిడ్ వంటి మహమ్మారి భారత దేశంలో విజృంభిస్తున్న సమయంలో కోవిడ్ నుంచి భారతీయ ప్రజల ప్రాణాలను కాపాడిన మహానుభావుడు నరేంద్ర మోడీ అన్నారు. ప్రపంచ దేశాలకు కూడా కోవిడ్ వ్యాక్సిన్ ఉచితంగా ఇచ్చి ఈ దేశం యొక్క గొప్పతనాన్ని చాటి చెప్పినటువంటి గొప్ప వ్యక్తి మోడీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వడ్ల రామచంద్ర చారి,శివ న్నగారి నవీన్ కుమార్, కుమ్మరి శ్రీకాంత్, ఆంద్యా ల ఉదయ్,మార్గం రజి నీకాంత్,రాజారాం బాలయ్య, రాందాస్, మార్గం సుభాష్,గొల్ల సాయిలు,కోలా అల్లూరి, రాకేష్,బొల్లు గణేష్, బందెల భీమయ్య, రాజా రాం సురేష్,ముకుంద రెడ్డి,మార్గం అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాలి

## - మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్

**సూర్య- బిక్కనూర్**



రానున్న ఎంపీటీసీ, జడ్పిటిసి, సర్పంచ్ ఎన్నికలలో మండలంలో గులాబీ జెండా ఎగరాలని, మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ మండల పార్టీ నేతలకు వివరించారు. మంగళవారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ ముఖ్య నాయకులు మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ను మర్యాద పూర్వకంగా కలిసి తాజా రాజకీయ పరిస్థితులను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నాయకులు విభేదాలు విడిచిపెట్టి ఐక్యంగా స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలన్నారు. తాను త్వరలో మండలంలోని అన్ని గ్రామాలలో పర్యటిస్తానని పార్టీ నాయకులకు భరోసా కల్పించారు. మాజీ ఎమ్మెల్యే ను కలిసిన వారిలో మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు దాయారి సాయిరెడ్డి, మాజీ ఉపసర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు బోడ నరేష్, తిప్పాపూర్ సింగిల్ విండో సొసైటీ చైర్మన్ ఏనుగు వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచుల పోరం మండల అధ్యక్షుడు మధుమోహన్ రెడ్డి, పట్టణ మాజీ వార్డు సభ్యులు చంద్రం, రవి, భాను, అంతంపల్లి పార్టీ సీనియర్ నాయకులు దేవేందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, సంగారెడ్డి, జీవన్ రెడ్డి ఆయా గ్రామాల నేతలు పాల్గొన్నారు

# సానిటరీ ఇన్స్పెక్టర్ అవినీతి పై - మున్సిపల్ కమీషణరకు పిర్యాదు

**సూర్య - మోపాల్**




నిజామాబాద్ మున్సిప్సల్ కార్పొరేషన్ లో కొందరు సానిటరీ ఇన్స్పెక్టర్ అక్రమాలకు పాల్పడుతున్నట్లు తెలిసింది. వివిధ జోనల్లో కొందరు కార్మికులు విధులకు హాజరు కాకపోయినా వారికి అటెండెన్స్ వేసి జీతాలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వసూళ్లపై జవాన్లకు ఎస్ఐ లు టార్గెట్ పెట్టినట్లు ప్రచారం జరుగుతుంది. డబ్బులు ఇవ్వని జవాన్లు, కార్మికులు వేధింపులకు గురుచేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. విధులకు హాజరు కాని కార్మికుల నుంచి నెల నెల 5000 రూపాయల వరకు ఎస్ఐ లు వసూలు చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. సానిటరీ ఇన్స్పెక్టర్లు అవినీతి, వేధింపులపై మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. గతంలోనూ కొందరు సానిటరీ ఇన్స్పెక్టర్లు కార్మికుల పట్ల దురుసుగా ప్రవర్తించడం. దాడి చేయడం లాంటి ఘటనలు జరిగాయి. మున్సిపల్ కార్పొరేషన్ పాలక వర్గం లేకపోవడంతో అడిగే వారు లేకుండా పోయారు.కొందరు ఎస్ఐ లు ఇస్తానుసారంగా విధులకు హాజరువుతున్నారని, సమయపాలన పాటించడం లేదని మాజీ కార్పొరేటర్లు సైతం ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం సానిటరీ ఇన్స్పెక్టర్లపై వచ్చిన ఫిర్యాదు పై కమిషనర్ ఏమి చేస్తారో వేచి చూడాలి.

# డబుల్ బెడ్ రూమ్ లను పరిశీలించిన అదనపు కలెక్టర్

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రం లోని ఉన్న డబుల్ బెడ్ రూమ్ లను జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్ మంగళవారం పరిశీలించారు. సోమవారం పట్టణ మాజీ సర్పంచ్ తునికి వేణు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డబుల్ బెడ్ రూమ్ లకు మరమ్మత్తు పనులు చేసి లబ్ధిదారులకు కేటాయించాలని కోరడంతో, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశాల మేరకు డబుల్ బెడ్ రూమ్ ల స్థితి గతులను పరిశీలిం చారు. ఈ సందర్భంగా విద్యుత్ వైర్లను, పైపు లైన్లను, డబుల్ బెడ్ రూమ్ లకు సంబంధించిన డోర్లను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం చూసి సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ ఉన్న సమస్యను కలెక్టర్ కు వివరించి మరమ్మత్తు పనులు చేపట్టి లబ్ధిదారు లకు డబుల్ బెడ్ రూమ్ లను అందిస్తామని లబ్ధిదారులకు హామీ ఇచ్చారు. అదనపు కలెక్టర్ వెంట ఆర్డిఓ వీణ, పంచాయతీరాజ్ ఈ ఈ దుర్గాప్రసాద్, డిప్యూటీ ఈఈ స్వామిదాస్, డి ఎల్ పి ఓ శ్రీనివాస్, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, ఎమ్మార్వో సునీత, గ్రామపంచాయతీ కార్యనిర్వాహణ అధికారి మహేష్ గౌడ్, పట్టణ మాజీ సర్పంచ్ తునికి వేణు, సింగిల్ విండో సొసైటీ వైస్ చైర్మన్ రాజిరెడ్డి, లబ్ధిదారులు ఉన్నారు

# సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా కృషి చేయాలి

## - అదనపు కలెక్టర్

**సూర్య- బిక్కనూర్**



ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమైన ందున సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రజ లకు అవగాహన కల్పిస్తూ చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ విక్టర్ వివరించారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిని ఆయన ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మెడిసిన్ స్టాక్ రూమ్ లోని మందు లను పరిశీలించారు. అన్ని రకాల వ్యాధులకు సంబంధించిన మందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆస్పత్రి పరిసర ప్రాంతాలను పరిశీలించి శుభ్రత పాటించడం పట్ల మండల వైద్యాధికారి హేమిమను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, ఆయుష్ వైద్యుడు డాక్టర్ వెంకటేశ్వర్లు, ఫార్మసిస్ట్ స్వామి, ల్యాబ్ టెక్నీషియన్ వనశ్రీ, హెల్త్ అసిస్టెంట్ సతీష్, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు

# పేదవారు ఆత్మగౌరవంతో బతకాలని ఇందిరమ్మ ఇండ్లు

**సూర్య- బిక్కనూర్**



నిరుపేద ఇండ్లు లేని వారు ఆత్మగౌరవంతో బతకాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా ఇందిరమ్మ పథకం ద్వారా ఇండ్ల నిర్మాణానికి 5 లక్షల రూపాయలు చెల్లించడం జరుగుతుందని, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను అందజేసి, నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎల్పిఓ శ్రీనివాస్, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మహేష్ గౌడ్, సింగిల్ విండో సొసైటీ చైర్మన్ గంగల భూమయ్య, మాజీ వైస్ ఎంపీపీ తాటిపాముల లింబాద్రి, మాజీ సర్పంచులు మహిపాల్ రెడ్డి, నరసింహారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్యాల సుదర్శన్, పార్టీ పట్టణ అధ్యక్షుడు అందే దయాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిద్ధిరాములు, పార్టీ సీనియర్ నాయకులు చలపతి, మద్దూరి రవి లబ్ధిదారులు ఉన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలి

## -జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్

**సూర్య,లింగంపేట్**



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సూచించారు. మంగళవారం లింగంపేట్ మండల కేంద్రంలోని బీసీ కాలనీలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను తొందరగా లబ్ధిదారుల పూర్తిచేయాలన్నారు.మండలంలోని అన్ని గ్రామాలలో నిర్మాణం చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను లబ్ధిదారులు వేగవంతంగా నిర్మించే విధంగా కార్యదర్శిలు వారికి అవగాహన కల్పించాలన్నారు.వీరి వెంట ఎంపీడీవో నరేష్,ఎంపిఓ మలహరి,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఉన్నారు.

# వరి ధాన్యానికి బోనస్ వెంటనే చెల్లించాలి

## - మాజీ ఎమ్మెల్యే

**సూర్య- బిక్కనూర్**



వరి ధాన్యం కొనుగోలు పూర్తి అయి నెల రోజులు గడుస్తున్న ఇప్పటివరకు వరి ధాన్యానికి బోనస్ చెల్లించలేదని, మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే రైతులకు ఇచ్చిన హామీ మేరకు బోనస్ డబ్బులను చెల్లించాలన్నారు. మంగళవారం మండలంలోని అంతంపల్లి సింగిల్ విండో సొసైటీ చైర్మన్ వలకొండ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ను ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ బంగ్లా రాజిరెడ్డి, డైరెక్టర్లు సీతారాం రెడ్డి, రాజిరెడ్డి పాలకవర్గ సభ్యులు ఉన్నారు

# విద్యార్థినులకు పాఠ్యపుస్తకాలు అందజేత

**సూర్య- బాన్సువాడ రూరల్**




బాన్సువాడ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మంగళవారం ప్రిన్సిపాల్ అసద్ ఫారూఖ్ విద్యార్థినులకు పాఠ్యపుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. కళాశాల విద్యార్థినులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో డివిజన్ స్థాయి, జిల్లా స్థాయి ఉత్తమ ర్యాంకులు సాధించారని తెలిపారు. జిల్లాలోని ఏకైక బాలికల జూనియర్ కళాశాల కావడంతో ఎక్కువ మంది అడ్మిషన్లు పొందుతున్నారన్నారు. కళాశాలకు ఉచిత హాస్టల్ వసతి, ఉచిత పాఠ్య పుస్తకాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థినులకు స్కాలర్షిప్స్ సౌకర్యం ఉందన్నారు. నిష్ణాతులైన అధ్యాపకులతో బోధన కొనసాగుతుందని, సీసీటీవీ పర్యవేక్షణలో మంచి నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు.

# నాణ్యమైన ఉత్పత్తులను ఎక్స్పోర్ట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




మంగళవారం కలెక్టరేట్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ ఆశీస్ సాంగ్వాన్ అధ్యక్షతన జిల్లాస్థాయి ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఫిబ్రవరిలో జరిగిన మొదటి డిఎల్ఈపిసి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. మొదటి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు పూర్తిస్థాయిలో అమలు కాకపోవడంతో అధికారుల అసహనం వ్యక్తం చేశారు. జిల్లాలో మంచి క్వాలిటీ గల బియ్యం, మొక్కజొన్న మరియు సోయాబీన్ పంటలు పండుతున్నాయని వీటిని సరైన రీతిలో మార్కెటింగ్ మరియు ఎక్స్పోర్ట్ చేస్తే జిల్లాకు మంచి గుర్తింపు వస్తుందని, రైతులకు వ్యాపారులకు మంచి లాభాలు వస్తాయని అన్నారు. జిల్లా పరిశ్రమల శాఖ అధికారుల సలహాలు తీసుకొని జిల్లాలోని వ్యాపారులు, మిల్లర్లు హైదరాబాదు లోనీ కామర్స్ అండ్ ఎక్స్పోర్ట్ శాఖ వారితో సంప్రదించి జిల్లా నుంచి మంచి క్వాలిటీ గల రైస్, మొక్కజొన్నలు, సోయాబీన్ ఎక్స్పోర్ట్ చేయాలని సూచించారు. జిల్లా నుండి నాణ్యమైన ఉత్పత్తులు ఎక్స్పోర్ట్ అయ్యేలా పరిశ్రమల శాఖ అధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని జిఎం డిఐసి లాలు నాయక్ ను ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్ద డంలో భాగంగా జిల్లా మహిళా సమైక్య ద్వారా ఒక రైస్ మిల్లును మరియు ఒక పెట్రోల్ పంపును ఏర్పాటు చేసేం దుకు చర్యలు తీసుకో వడం జరిగింద ని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ కామర్స్ & ఇండస్ట్రీస్ అడిష నల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ శైలజ, ఎంఎస్ఎంఈ అసిస్టెంట్ డైరెక్టర్ రాజేష్ నాయక్, డిఆర్డిఓ సురేందర్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, ఎల్డిఎం చంద్రశేఖర్, జిల్లా మార్కెటింగ్ అధికారి రమణ, రైస్ మిల్లర్లు, వ్యాపారులు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల పనితీరుపై సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పి

**- పెండింగ్ లో ఉన్న కేసుల పరిష్కారానికి కృషి చేయాలి -నేరాలపై కట్టుదిట్టు చర్యలు - ప్రజల భద్రతే ప్రథమం**

**- సైబర్ మోసాల నుంచి రక్షణ కోసం ప్రజలను ప్రతి రోజు జాగ్రత్తలతో అప్రమత్తం చేయాలి**

**-నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ.. పెండింగ్ (అండర్ ఇన్వెస్టిగేషన్) లో ఉన్న కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు పరిమితంగా ఉండాలని, గ్రేవ్ కేసుల్లో SOP పాటిస్తూ, త్వరగా, నాణ్యమైన దర్యాప్తు పూర్తి చేసి బాధితులకు న్యాయం అందించాలని, చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న కేసుల ను అడిగి త్వరితగతిన వాటి విచారణ పూర్తిచేయాలి అని సూచించారు. పోలీస్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ ప్రతి ఒక్క ఫిర్యాదును స్వీకరించిన వెంటనే సమస్య పరిష్కరించే దిశగా కృషి చేయాలని తెలిపారు. పోలీసు అవగాహన కార్యక్రమాలు గ్రామ గ్రామాన నిర్వహిస్తూ ప్రజలతో మంచి సత్సంబంధాలను ఏర్పరుచుకో వాలని, సమాచార వ్యవస్థను మరింత పటిష్టం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో పనిచేసే ప్రతి ఒక్క అధికారి నీతినిజాయితీతో విధులను నిర్వర్తించాలని, ఎలాంటి అసాంఘిక కార్యకలా పాలకు తావులేకుండా విధినిర్వహణలో తనదైన పనితనాన్ని చూపించాలన్నారు. కేసుల నమోదు లో నేరస్తులను త్వరగా అరెస్టు చేసి రిమాండ్కు పంపాలని సూచించారు. పోలీస్టేషన్ల నందు ప్రతిరోజు సిబ్బంది క్రమశిక్షణ మరియు సమయ పాలన ను కలిగి ఉండేలా, ప్రతిరోజు రోల్ కాల్ ను నిర్వహించి పర్యవేక్షించాలన్నారు. పట్టణాల నందు బీట్ సిస్టం మరింత పటిష్టంగా నిర్వహి స్తూ ఎలాంటి దొంగతనాలు జరగకుండా గస్తీ నిర్వహించాలని సూచించారు. పోలీ స్టేషన్లో గ్రామాలకు కేటాయించిన విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థను పర్యవేక్షిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చూడాలన్నారు. డయల్ 100 నకు ఫోన్ రాగానే సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు అండగా నిలబడాలని సూచించారు. జిల్లా ప్రజలు సైబర్ క్రైమ్స్ బారిన పడకుండా నిత్యం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ అప్రమత్తం చేయాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో ఎలాంటి అలసత్వం వహించారాదని అన్నారు. మద్యం సేవించి వాహనాలను నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వ్యక్తులపై నిత్యం డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కే నరసింహారెడ్డి , కామారెడ్డి ఏఎస్పి చైతన్య రెడ్డి డీఎస్పీలు శ్రీనివాస్ రావు, విఠల్ రెడ్డి, , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ తిరపయ్య, సీఐలు,ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## కోరిక తీర్చమన్నందుకే హత్య

**-సిఐ శ్రీనివాస్**

**సూర్య- నవీపేట్**



తన తండ్రి తాగిన మైకం లో తన కోరిక తీర్చాలని బలవంతం చేయడంతో రోకలి దుడ్డుతో తలపై రెండుసార్లు బాది హత్య చేసినట్లు హంతకు రాలు అంగీకరించి ందని సీఐ శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం సిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో సిఐ వివరాలను వెల్లడించారు. మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన పల్లపు నర్సయ్యకు ఇద్దరు కూతుళ్లు సంతానం ఇరువురికి పెళ్లిళ్లు జరిగాయి. పెద్దకూతురు గంగామణి భర్త గత పది సంవత్సరాల క్రితం చనిపోతే గంగామని తన ఇద్దరు పిల్లలతో తల్లి గారి ఇంట్లోనే ఉంటుంది. చిన్న కూతురు మక్కల వర్షిత అత్తగారి గ్రామమైన కొత్తపేటలో ఉంటుంది. పెద్ద కూతురు రెండో పెళ్లి చేసుకొని రాగా తండ్రి గొడవ చేయడంతో నిజామాబాద్ లో ఉంటుంది. చిన్న కూతురు వర్షిని సోమవారం ధర్మారంలో గల తండ్రి దగ్గరకు వెళ్లగా తాగిన మత్తులో ఉన్న తండ్రి కూతురిని లైంగిక కోరిక తీర్చాలంటూ వేధించడంతో వర్షిని పక్కనే ఉన్న రోకలి దుడ్డుతో తండ్రి తలపై రెండుసార్లు కొట్టగా రక్త స్రావం జరిగి అక్కడికక్కడే మరణించాడని. రక్తపు మడుగులో పడి ఉన్న తండ్రిని చూసి భయభ్రాంతులకు గురైన కూతురు ఇంట్లో నుంచి పారిపోయిందని మంగళవారం ఉదయం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సిఐ తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఆయనతోపాటు ఎస్సై వినయ్ కుమార్ పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ సేవలపై సమీక్ష సమావేశం లో పాల్గొన్న జిజిహెచ్ సూపర్డెంట్ డాక్టర్ ఫరీదా

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జిజిహెచ్ హాస్పిటల్ నందు మంగళవారం రోజున జిజిహెచ్ సూపర్డెంట్ డాక్టర్ ఫరీదా ఆధ్వర్యంలో ఆరోగ్యమిత్రాలతోని మంగళవారం సమీక్ష సమావేశం ఏర్పాటు చేసినట్లు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇన్చార్జి జిల్లా మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. ఈ సమావేశంలో ఆరోగ్యశ్రీ సేవ ద్వారా ప్రజలకు అందుతున్న ఆరోగ్య మిత్రుల ద్వారా ఆరా తీయడం జరిగింది. అదేవిధంగా అర్హులైన లబ్ధిదారులకు నిరంతరం సేవలు అందించే విధంగా ఆరోగ్య మిత్రులకు దిశ నిర్దేశం చేయడం జరిగిందన్నారు. సమావేశం అనంతరం జి జి హెచ్ హాస్పిటల్ సూపర్డెంట్ మరియు ఆరోగ్య మిత్ర లతో ఆరోగ్య శ్రీ సేవలు అందించే సమస్యల పైన చర్చించడం జరిగింది. అనంతరం రిజిస్టర్లను, రికార్డులను పరిశీలించడం జరిగింది. ఈ సమావేశంలో జి జి హెచ్ హాస్పిటల్స్ సూపర్డెంట్ ఫరీదా బేగం, ఉమ్మడి జిల్లాల టీం లీడర్లు అల్లా వుద్దీన్, యశ్వంత్, జిల్లాల వారీగా ఆరోగ్య మిత్రులు పాల్గొన్నారు.

## పౌష్టిక ఆహారంతో తల్లి బిడ్డకు ఆరోగ్యం

**- సూపర్వైజర్ భాగ్యలక్ష్మి..**

**సూర్య-నవీపేట్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే పౌష్టికరమైన ఆహారం గర్భిణీ స్త్రీలు తీసుకుంటే తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని సూపర్వైజర్ భాగ్యలక్ష్మి అన్నారు. మంగళవారం మండలంలో గల నాగేపూర్ అంగన్వాడి కేంద్రంలో శిశు సంక్షేమ శాఖ చేపట్టిన అమ్మ మాట-అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా చిన్నారులతో ర్యాలీ నిర్వహించి అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. రెండునర సంవత్సరాలు దాటిన చిన్నారులను తప్పనిసరి అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని అన్నారు. గర్భంతో ఉన్న మహిళలు పౌష్టికరమైన ఆహారం తీసుకుంటే గర్భంలోని శిశువు పుట్టేటప్పుడు ఆరోగ్యంగా పుడతారని, అలాగే పుట్టిన పిల్లలకు తల్లిపాలే శ్రేయస్కరం అని అన్నారు. అంగన్వాడి కేంద్రానికి వచ్చే చిన్నారులకు ప్రభుత్వం సరఫర చేసే బాలామృతం, గుడ్లు పంపిణీ చేస్తున్నామని పోషక లోపం కలిగిన చిన్నారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇందిర మాట్లాడుతూ. ఐదు సంవత్సరాలు దాటిన పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లులకు సూచించారు. ప్రస్తుతం ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా సకల సౌకర్యాలతో ఆంగ్లమధ్యమంతో కూడిన బోధన సాగిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ఉచితంగా కల్పిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మనోహర్, అంగన్వాడీ టీచర్లు శృతిమ, అనురాధ ఆరోగ్య సిబ్బంది కల్పన, పద్మలత, అనురాధ ఐకెపిసి పల్లి అరుణ, సరిత, పాఠశాల ఉపాధ్యాయులు, చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవ దశాబ్ది ఉత్సవాలపై అవగాహన కార్యక్రమం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




కామారెడ్డి జిల్లా వైద్య మరియు ఆరోగ్య కార్యాలయం ఆవరణలో మంగళవారం రోజున అంతర్జాతీయ యోగా దినోత్సవ దశాబ్ది వేడుకల సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. జిల్లా వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ప్రకృతి వైద్యాధికారి డాక్టర్ దేవయ్య యోగ వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు, నిద్రకు ఉపయుక్తమైన చిట్కాలు, కోపం తగ్గించే ప్రాణాయామాలు మరియు పని ఒత్తిడిని తగ్గించే యోగాసనాలపై విశదంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆయుష్ ప్రోగ్రాం మేనేజర్ ఆకుల శ్రీకాంత్, DEMO వేణుగోపాల్, HEO చలపతి, NHM జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ పద్మజ, యోగ శిక్షకులు లింగమూర్తి,సూపరింటెండెంట్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ యోగాను నిత్యజీవితంలో భాగం చేసుకోవాలనీ, ఇది శారీరక-మానసిక ఆరోగ్యానికి మేలు చేస్తుందనీ పేర్కొన్నారు.

## తాండూర్ గ్రామపంచాయతీ రికార్డులను తనిఖీ చేసిన డిఎల్పిఓ

**సూర్య, నాగిరెడ్డిపేట్**



మండలంలోని తాండూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఎల్లారెడ్డి డిఎల్పిఓ సురేందర్ రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం గ్రామంలో చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతి పనులను పంచాయతీ కార్యదర్శి సంతోష్ కుమార్ తో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డిఎల్పిఓ సురేందర్ గ్రామపంచాయతీ అధికారులను సక్రమంగా నిర్వహించాలని, గ్రామంలో ప్రతిరోజు త్రాగునీటి సరఫరా, చెత్త సేకరణ, మురికి కాల్వల పరిశుభ్రత సక్రమంగా జరిగేలా చూడాలని పంచాయతీ కార్యదర్శి ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇళ్ళ నిర్మాణాలను వేగంగా చేపడుతూ త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా డిఎల్పిఓ సురేందర్ లబ్ధిదారులకు ఇంటి నిర్మాణం తొందరగా పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సంతోష్ కుమార్,ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు,కారోబార్ విట్టల్ ఉన్నారు.